ప్రజాశక్తి

ఆదివారం 28 డిసెంబర్ 2025 8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా



రామారావు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు సిహెచ్.బాబురావు, వై.నేతాజీ, ఎం.రవి

రాజధాని రైతుల ఆవేదన ఆలకించండి

- రెండో దశ భూ సమీకరణకు స్వస్తి పలకాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు డిమాండ్
- ప్రాణాలు విడిచిన మందడం రైతు రామారావుకు నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు : ప్రభుత్వం రెండో దశ భూ సమీకరణకు స్వస్తి పలకాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. ఎన్ 8 రోడ్డు నిర్మాణంపై మందడంలో జరిగిన సమావేశంలో మాట్లాడిన అనంతరం గుండెపోటుతో మరణించిన రైతు దొండపాటి రామారావు భౌతికకాయాన్ని బాబురావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి శనివారం సందర్శించి నివాళులర్పించారు. రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం బాబూరావు మీడియాతో మాట్లాడుతూ మంత్రి నారాయణ సమక్షంలో జరిగిన సమావేశంలో రైతు రామారావు తన ఆవేదనను వ్యక్తం చేసిన అనంతరం మరణించారని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణంలో భూములతోపాటు ఇళ్లు కూడా పోతున్నాయన్న ఆవేదన ఒక్క రామారావులోనే కాదని, రైతులందరిలోనూ ఉందని అన్నారు. రామారావు ఆవేదనకు, బాధకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, రామారావు మరణంతోనైనా ప్రభుత్వ ఆలోచనా విధానం మారాలని అన్నారు. రైతులు, ప్రజలతో చర్చించి హామీల అమలుకు ఉపక్రమించాలని కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో కూడా రైతుల కష్టాలు కొనసాగుతున్నాయన్నారు. మొదటి దశ భూములు తీసుకొని మూడేళ్లలో అభివృద్ధి చేస్తామని చెప్పి 12 ఏళ్లయినా ప్లాట్లను అభివృద్ధి చేయలేదని, రైతులు పలుమార్లు అడగగా ఇటీవల టెండర్లు పిలిచారని చెప్పారు. 16 నెలలు ఓపిక పట్టి రోడ్డెక్కుతామని రైతులు హెచ్చరిస్తేనేగానీ ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. రైతులకు బ్యాంకులు నయాపైసా రుణం ఇవ్వడం లేదని, కార్పొరేట్ కంపెనీలకు మాత్రం రుణాలు, స్థలాలు దక్కుతున్నాయని అన్నారు. రాజధానికి మొదటి దశలో భూములిచ్చిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో రెండో దశలో మరిన్ని భూములు తీసుకోవడం సరికాదన్నారు. రెండో దశలో భూములు తీసుకోకపోతే అమరావతి మున్సిపాలిటీగా మిగిలిపోతుందని సిఎం చంద్రబాబు అంటున్నారని, ఈ విషయాన్ని ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదని నిలదీశారు. మందడంలో ఇళ్లు తొలగించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని గ్రామస్తులు సూచిస్తున్నారని, వారి సూచనలను ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమరావతిలోజరుగుతున్న పరిణామాలతోనైనా రాష్ట్రంతోపాటు కేంద్రం కూడా కళ్లు తెరవాలన్నారు. అమరావతే రాజధాని అని చట్టం తీసుకురావడంలో కేంద్రం అలసత్వం చూపుతోందని విమర్శించారు.

180 కిలోల గంజాయి స్వాధీనం

ఐదుగురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - గన్నవరం (ఉంగుటూరు) : కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద ఆవుటపల్లిలో 180 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు గన్నవరం డిఎస్‌పి చలసాని శ్రీనివాసరావు తెలిపారు. ఆత్కూరు పోలీసులు స్వాధీనం చేసుకున్న ఈ గంజాయి విలువ సుమారు రూ.90 లక్షలు ఉంటుందని తెలిపారు. ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు పోలీస్ స్టేషన్లో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం పెద ఆవుటపల్లి గ్రామం ఈశాన్య గార్డెన్స్ ఖాళీ ప్లాట్ల (మిగతా 2లో)



నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి మీడియాతో మాట్లాడుతున్న డిఎస్‌పి చలసాని శ్రీనివాసరావు

ప్రమాదంలో కృష్ణా డెల్టా !

- ఆయిల్ షెల్ గ్యాస్ తవ్వకాల లీజు 'వేదాంత'కు
- 35 ప్రాంతాల్లో ఆయిల్, సహజవనరుల వెలికితీత ప్రతిపాదనలు
- పర్యావరణ సమస్యలపై శాస్త్రవేత్తల హెచ్చరికలు



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పర్యావరణ సమస్యలు, ప్రజా వ్యతిరేకతను పట్టించుకోకుండా కార్పొరేట్ సేవల్లో ప్రభుత్వాలు తరిస్తున్నాయి. తాజాగా కృష్ణాతీరంలో ఆయిల్ షెల్ గ్యాస్ తవ్వకాలను 'వేదాంత' కంపెనీకి కేంద్రం లీజుకు ఇస్తూ జివో నంబర్ 75ను విడుదల చేసింది. 2020లో ఈ సమస్య ముందుకు వచ్చినప్పుడు తీర ప్రాంతంలోని ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోసారి సమస్య ముందుకు రావడంతో కృష్ణా డెల్టా తీర ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెలికతీతతో వచ్చే సమస్యలపై పర్యావరణ శాస్త్రవేత్తలు కేంద్రానికి లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ప్రజాగ్రహం

కృష్ణాజిల్లాలోని నాలుగు మండలాల్లో 35 బావుల తవ్వకాలపై వాతావరణ కాలుష్య నియంత్రణా మండలి (పిబిసి) 2020 డిసెంబర్ 17న ఆయా గ్రామాల్లో ప్రజాభిప్రాయసేకరణ జరుపుతామని ప్రకటించింది. అయితే ప్రజల్లో ఆగ్రహాన్ని గుర్తించి వెనక్కితగ్గింది. ఈసందర్భంగా పర్యావరణ వేత్తలు, ప్రజాసంఘాలు రౌండ్‌టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి షెల్‌గ్యాస్ తవ్వకాలతో ఏర్పడే ముప్పుపై ప్రజలకు అవగాహన కల్పించాయి. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా 'వేదాంత' కంపెనీకి లీజుకు ఇచ్చింది. కృష్ణాజిల్లా మొవ్వ మండలంలో 14 ఆయిల్ గ్యాస్ బావులు, గూడూరు మండలంలో 18, ఏలూరు జిల్లా కలిదిండి మండలంలో 2, మచిలీపట్నం మండలంలో ఒకటి మొత్తం 35 బావులు ఏర్పాటుకు గతంలో ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి.

సమస్య ఇలా

1500 హెచ్‌పి సామర్థ్యం కలిగిన రిగ్‌లతో ఆయిల్, సహజ వాయివు వెలికితీతకు 3 వేల మీటర్ల లోతు వరకు డ్రిల్లింగ్ చేస్తారు. ఫ్రాక్టింగ్ పద్ధతిలో ఆయిల్, సహజ వనరుల వెలికితీత జరుగుతుంది. ఈ పద్ధతిలో ఆయిల్ వెలికితీతకు రకరకాల రసాయనాలను భూమిలోకి పంపుతారు. వేల మీటర్ల లోతుకు డ్రిల్లింగ్ చేసి రసాయనాలు పంపండంతో భూమిలోని నీరు సహజత్వం కోల్పోతుంది. సముద్రపు నీరు భూగర్భంలోకి మరింతగా చొచ్చుకువచ్చే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు ఉప్పునీరుగా మారి ఆయా ప్రాంతాల్లో భూములు చౌడుబారే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన ఉంది. దీనికితోడు తీరం వెంబడి ఆయిల్ బావులు తవ్వకాలతో రసాయనాలు పంపే క్రమంలో కార్బన్‌డయాక్సైడ్ విపరీతంగా విడుదలై భూతాపం పెరుగుతుందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

రెండు పంటలు పండే భూములు

ఆయా గ్రామాల్లోని భూముల్లో ఖరీఫ్‌లో వరి, రెండో పంటగా అపరాలు సాగవుతున్నాయి. 35 బావులు ఏర్పాటు చేసి ఆయిల్, సహజవాయువులను వెలికితీత, దాని రవాణా తదితరాలకు వందల ఎకరాలు భూమి సేకరించాల్సి ఉంటుంది. అయిల్ వెలికితీసే క్రమంలో వెలువడే వ్యర్థాలు, రసాయనాలతో నీరు కలుషితం కావడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని వందల ఎకరాల భూములు చౌడు బారతాయని ఆందోళ వ్యక్తమవుతోంది. దీనికారణంగా భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఆహారధాన్యాల ఉత్పత్తుల దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

వేదాంత చుట్టూ వివాదాలు

వేదాంత లిమిటెడ్ సంస్థ చుట్టూ వివాదాలు ముసురుకుని ఉన్నాయి. ఈ కంపెనీ మోసపూరిత ఒప్పందాలపై పలుచోట్ల ప్రజాగ్రహం వ్యక్తమవుతోంది. ఇతర రాష్ట్రాల్లో కేసులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భూ సేకరణ, పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను వేదాంత ఎంత వరకు తీసుకుంటుందనే ఆందోళన ప్రజల్లో ఉంది. ఖర్చు తగ్గించుకునే క్రమంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా పర్యావరణం దెబ్బతింటుంది. ఆయిల్ గ్యాస్ వెలికితీసే బాధ్యతలను ఒఎన్‌జిసి లాంటి ప్రభుత్వరంగ సంస్థలకు అప్పగించకుండా 'వేదాంత'కు ఇవ్వడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

నేడు ఎ.కొండూరులో 'తలసేమియా'పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్‌టిఆర్ జిల్లా ఏ కొండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు "తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా'పై అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు వేదిక జిల్లా కన్వీనర్ జి.విజయ్ ప్రకాష్ తెలిపారు. ప్రజారోగ్య వేదిక, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సంయుక్త ఆధ్వర్యాన జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఆ మండలంలో పర్యటించిన ప్రజార్యోగ వేదిక నేతలు సంబంధిత వ్యాధిగ్రస్తులను గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న సదస్సు, వైద్య శిబిరంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్, డాక్టర్ వి.శ్రీదేవి, ప్రజారోగ్య వేదిక నేతలు పాల్గొంటారని తెలిపారు.



కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకిలో జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా నాయకులు వై.నరసింహారావు

వార్త 5లో

సిఐటియు అఖిల భారత మహాసభ విజయవంతం కోరుతూ బైక్ ర్యాలీలు



ఆకట్టుకున్న 'రాగాల పల్లకిలో...'

విజయవాడ : 'మధు స్వరమాలిక' సమర్పణలో "రాగాల పల్లకిలో.." మకుటంతో శనివారం గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్‌లో సినీ సంగీత విభావరి జరిగింది. సంస్థ అధ్యక్షురాలు, గాయని వి.ఉమామహేశ్వరి, వి.హరిప్రసాద్ నిర్వహణలో జరిగిన కచేరీలో 'యువ గాన గంధర్వ' అర్జా శ్రీకాంత్ బాబు, 'అమత గాత్రధారి' టి.కె.శ్రీనివాసన్ (వ్యాఖ్యాత), రఘుపతి. పవన్, సత్యస్వాతి, ఎం.రాధ, పద్మజ, వాణీరామ్ తదితరులు పాడిన పాటలు ప్రేక్షకుల్ని అలరించాయి. ట్రాక్స్: సూర్య, మున్నాభాయ్. గాయనీ గాయకులను పలువురు అభినందించారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విజయవాడ : శ్రీ కళాభారతి కళా సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ కౌతా పూర్ణానందం హాలులో 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో డా. ఎస్.ఆదినారాయణరావు (ఆది లీలా ఫౌండేషన్- న్యూఢిల్లీ), గోళ్ళ నారాయణరావు. కె.డేవిడ్ రాజు, పి.ఎ.జోసఫ్, సీహెచ్. చిట్టిబాబు, ఎ.జయప్రభు, యు.వి.రత్నం, బి.ఆంజనేయరాజు, ఎం.జోగారావు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ప్రతిభా పురస్కారాలు..

విజయవాడ : నవ తెలుగు తేజం (సచిత్ర మాస పత్రిక), శ్రీలలిత కళా ప్రవంతి ఆధ్వర్యంలో.. ఆది లీలా ఫౌండేషన్ (న్యూఢిల్లీ) సౌజన్యంతో శనివారం రాత్రి స్థానిక గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై పాత కొత్త పాటలతో పి.వి.ఎస్.ఎన్.శర్మ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరిగింది. పలువురు ఔత్సాహిక గాయనీ గాయకులు పాటలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా విశిష్ట సేవలందించిన ఆర్.శ్రీలక్ష్మీదేవికి మహిళా రత్న పురస్కారం, కె.రవిప్రసాద్‌కు కవిరత్న, వి.విజయ శ్రీదుర్గకు మహిళా కవిరత్న, కె.కైవల్యా రెడ్డికి అభినందన పురస్కారం అందించారు. వండర్ బుక్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డీ బేబీ ఎం.కేతనారెడ్డి నత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డా. పి.పద్మావతి శర్మ (శ్రీలలితా కళాశాల ప్రవంతి), ఎస్.ఆదినారాయణరావు (ఆది లీలా ఫౌండేషన్.. న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కామినేని సీత, డాక్టర్ డి.వి.ఎస్.లోకేశ్వరరావు, ఎస్.మురళీమోహన్, గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

వినూత్న సంగీత కచేరీకి శ్రీకారం..

విజయవాడ : స్థానిక ప్రముఖ సంగీత విభావరి నిర్వహణ సంస్థలు "స్వరలయ" (సాంస్కృతిక సంస్థ), జి.ఎస్.మెలోడీస్ సంయుక్త ఆధ్వర్యంలో 'ధారావాహిక సంగీత విభావరి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ప్రతినెల ఆఖరి శనివారం "మీ ఎదుట.. మా పాట" మకుటంతో- పాడిన పాట మళ్లీ పాడకుండా 25 నెలలపాటు మొత్తం 1,001 పాటలు పాడతారని నిర్వాహకులు ఎస్వీ రమణమూర్తి (అధ్యక్షులు), ఎస్. ఆర్.ప్రభాకర్ (కార్యదర్శి) తెలిపారు. ప్రారంభ కార్యక్రమంగా శనివారం రాత్రి గాంధీనగర్ వి.హెచ్. గ్రంథాలయంలో "స్వరలయ చక్రవర్తి" వై.ఎస్.రామకృష్ణ, కె.వి.బి.ఆనంద్, అంజుస్వామి, విష్ణుప్రియ, సుకన్య, రవీంద్రనాథ్, వెంకట్, సురేష్ బాబు, ఆత్మా శ్రీరామ్, రాజ్ కిషోర్, శ్రీకృష్ణ తదితర గాయనీ గాయకులు ఆయా సినిమా పాటలతో ప్రేక్షకుల్ని అలరించారు. కె.సూర్యప్రకాష్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ మెట్రో పాలిటన్ ఆర్.ఎం.) ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్యక్రమానికి పి.మోహన్ రామ్ ప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

పలు అభివృద్ధి పనులకు విఎంసి స్టాండింగ్ కమిటీ ఆమోదం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం శనివారం జరిగింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పలు అంశాలపై చర్చించారు. 44వ డివిజన్‌లోని బైపాస్ రోడ్డు నుంచి లేబర్ కాలనీకి వెళ్లే రహదారి దెబ్బతిన్నందున సిసి రోడ్డుతోపాటు డ్రెయిన్ నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ కోరిన నేపథ్యంలో సాధారణ నిధులు రూ.35.90 లక్షల అంచనా విలువ కలిగిన అంశాన్ని తదుపరి సమావేశానికి వాయిదా వేశారు. నగరంలో క్రీడా ప్రాంగణాలు, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలు, స్విమ్మింగ్‌పూల్స్ వినియోగించుకునేందుకు క్రీడాకారులకు, స్థానిక ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి ఇద్దరు జిమ్ కోచ్‌లను నియమించుకునే విధంగా ఆమోదం తెలిపారు. జిమ్ కోచ్‌లకు ఒక్కొక్కరికి నెలకు రూ.15 వేలు, అథ్లెటిక్ అండ్ ఫిజియోథెరపిస్టులను నియమించుకోవడానికి నెలకు రూ.25 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. సర్కిల్-2 పరిధిలో డబుల్ అసెస్మెంట్ల కారణంగా వసూలుకు సాధ్యంకాని మూడు అసెస్మెంట్లకు సంబంధించి డిమాండ్, వడ్డీతో రూ.4.24 లక్షల విలువైన పన్ను బకాయిలను రద్దు చేస్తూ తీర్మానించారు. సర్కిల్-1 పరిధిలోని ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులోని మానవ మందిర్‌రోడ్డు నుంచి అన్న క్యాంటీన్ రోడ్డు వరకు హెచ్‌డిపిఇ పైప్‌లైన్‌కు రూ.22.99 లక్షలను సాధారణ నిధుల నుంచి మంజూరుకు సమావేశం ఆమోదం తెలిపింది. ఇదే సర్కిల్ పరిధిలో 50వ డివిజన్‌లోని లంకిపాండు వీధిలో దెబ్బతిన్న రిటైనింగ్ వాల్ నిర్మించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరిన దానిపై రూ.23.07 లక్షల అంచనా విలువతో విఎంసి సాధారణ నిధుల నుంచి వ్యయం చేసే విధంగా సమావేశం తీర్మానం చేసింది. విఎంసి వర్క్స్ డివిజన్-3లోని 4వ డివిజన్‌లో టవర్ లైన్ రోడ్డు ఆక్రమణలు తొలగించి, వెట్ మిక్స్ రోడ్డు నిర్మాణానికి రూ.49.67 లక్షల అంచనా విలువతో సాధారణ నిధులు కేటాయించి, ఖర్చు చేసే విధంగా స్టాండింగ్ కమిటీ తీర్మానించింది.

ఘనంగా ఎఐపిఎన్‌బిఒఎ మహాసభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎఐపిఎన్‌బిఒఎ) విజయవాడ సర్కిల్ నాలుగో త్రైవార్షిక మహాసభ శనివారం విజయవాడలో ఘనంగా జరగాయి. ఈ సభలో ప్రముఖ అధికారులతోపాటు సంఘ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ మహాసభకు పిఎన్‌బి హైదరాబాద్ జోనల్ హెడ్ వందన పాండే, విజయవాడ సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు భద్రత, ఉద్యోగ పరమైన హక్కులు, బ్యాంకు అభివద్ధిలో సంఘాల పాత్రను ప్రశంసించారు. అసోసియేషన్ అధ్యక్షులు కుషాల్ గుప్తా అధ్యక్షత వహించారు. ముఖ్య వక్త, ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి దిలీప్ సహా మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో మారుతున్న పరిస్థితులు, అధిక భారం, టెక్నాలజీకి అనుగుణంగా మానవ వనరుల అభివద్ధి అవసరంపై దష్టిపెట్టాలన్నారు. సంఘాలు సమగ్ర అభివద్ధికి భాగస్వాములుగా ఉండాలని పిలుపునిచ్చారు. బ్యాంకు ఉద్యోగుల ఐదు రోజుల పని దినాలకు సంబంధించి న్యాయ మైన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐపిఎన్‌బిఒఎ చైర్మన్ కౌశిక్ ఘోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి వెంకన్న, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం శివ మోహన్, విజయవాడ సర్కిల్ సెక్రటరీ పి.నారయ్య, అధ్యక్షులు షేక్ గౌస్ పాల్గొన్నారు. ఎపి జనరల్ సెక్రటరీ జయ కుమార్ గత మూడేళ్లలో జరిగిన కార్యక్రమాలపై నివేదిక ప్రవేశపెట్టారు.

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాగతం

ప్రజాశక్తి - గన్నవరం : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు గన్నవరం విమానాశ్రయంలో శనివారం ఘన స్వాగతం లభించింది. న్యూఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఆమెకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ల రాము, పలువురు అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం నిర్మలా సీతారామన్ రోడ్డు మార్గంలో విజయవాడ వెళ్లారు.



180 కిలోల గంజాయి స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

వద్ద అనుమానాస్పదంగా ఉన్న కారు, బొలెరో పికప్ వ్యాన్ గురించి ఆత్కూరు ఎస్ఐ ఈగల్ టీం ద్వారా సమాచారం లభించిందని చెప్పారు. ఆ సమాచారం మేరకు ఆత్కూరు పోలీసులు అక్కడికి వెళ్లారని, అయితే అక్కడ ఉన్న ఐదుగురు వ్యక్తులు వాహనాలు వదిలి పారిపోయేందుకు ప్రయత్నించారని తెలిపారు. పోలీసులు వారిని పట్టుకుని విచారించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వ్యాన్లో ఒడిశాలోని జనతాపై అనే గ్రామం నుంచి కొనుగోలు చేసిన 180 కిలోల (2 కిలోల చొప్పున 90 ప్యాకెట్లు) గంజాయి ఉందని తెలిపారు. థర్మకోల్ బాక్సుల్లో దాచి అనుమానం రాకుండా బెంగళూరుకు రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. పోలీసుల దృష్టిని మరల్చేందుకు ముందు కారులో నిందితులు పైలట్‌గా వెళుతున్నారని తెలిపారు. నిందితులను హనుమాన్ జంక్షన్ సీఐ విచారించినట్లు తెలిపారు. నిందితుల్లో కర్నాటకకు చెందిన సన్నప్ప మారెప్ప, విశాఖపట్నంనకు చెందిన బంటు తాతారావు, బొమ్మినాయిని మోహనరావు, గండేపల్లి అభిరాం సంపత్ (రామ్), పాయకరావుపేటకు చెందిన గరికన రాజేష్ ఉన్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన హనుమాన్ జంక్షన్ సిఐ ఎల్.రమేష్, ఆత్కూరు ఎస్‌హెచ్‌ఓ ఎన్.ఎల్.ఎన్. మూర్తి, ఈగల్ టీం సిఐ ఎం. రవీంద్ర, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలను ఎస్పి విద్యాసాగర్ నాయుడు ప్రత్యేకంగా అభినందించి రివార్డు అందజేశారు.

30న పెడనలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 30 న మంగళవారం పెడనలోని శ్రీ విజయానంద డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా' నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో, హెటురో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎం ఆర్ ఎఫ్ టైర్స్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డ్ ప్రిన్స్ జ్యూవెల్ ఇండస్ట్రీ ఇండియా లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎల్విన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 88977 72488, 99664 89796 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం వణుకూరు గ్రామంలో మన బడి మన భవిష్యత్తు నిధులు 14 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేసిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో జరిగే రోజువారీ కార్యక్రమాల పట్ల ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. శిశు సంరక్షణ, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్ యుటిఎఫ్ 2026 సంవత్సరం క్యాలెండరులు, డైరీలు, వాల్ స్టిక్కెర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.హిమకుమారి, ఎమ్. విజయశ్రీ, జిల్లా కౌన్సిలర్ పి. కుసుమ కుమారి, మండల కార్యదర్శులు రియాజ్ బాషా, ఉపాధ్యాయులు వహీదా బేగం, జ్యోతి, బెనిజర్ సుల్తానా, రెహమాన్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం : మంత్రి



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం 20వ డివిజన్ గిలకల దిండిలో డ్రైనేజ్, మంచి నీటి పైపులైన్, గ్రామీణ రోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్రైనేజ్ పనుల కోసం ఇప్పటికే రూ.12 కోట్లు ఖర్చు చేశామని, మరో రూ.70 కోట్ల వ్యయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేయబోతున్నామన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు , డిసిఎం ఎస్ చైర్మన్ బండి రామ కృష్ణ, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ , లంకె నారాయణ ప్రసాద్ , కొక్కిలిగడ్డ నాగ రమేష్, గిలకలదిండి ఇంచార్జి రమేష్ పాల్గొన్నారు.

బందరును క్రీడా కేంద్రంగా మారుస్తాం : మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం ను క్రీడలకు కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నేషనల్ కాలేజీ మైదానంలో బందరు ఓల్డ్ క్రికెటర్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ 2025ను మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా టోర్నీ నిర్వహిం చడం అభినందనీయం అన్నారు. అంబటి రాయుడు ఆధ్వర్యంలో ఏపీలో ఒక క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే మచిలీపట్నంలో క్రికెట్ అభివద్ధికి ప్రత్యేకమైన కమిటీ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-మోపిదేవి : ద్విచక్రవాహనాలపై ప్రయాణించేటప్పుడు ప్రాణరక్షణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవనిగడ్డ డిఎస్పి తాళ్లూరి విద్య శ్రీ అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కాసానగరం గ్రామం వద్ద ప్రధాన జాతీయ రహదారిపై శనివారం ద్విచక్ర వాహనదారులకు చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు ఆధ్యర్యంలో హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని ఆపి, వారికి డి.ఎస్.పి విద్యశ్రీ హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోవడంతో వారికి జరిమానా విధించకుండా, వారి చేత హెల్మెట్లు కొనుగోలు చేయించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి స్టేషన్ కు చెందిన పలువురు పోలీసులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్‌పై అవనిగడ్డ సీఐ జి. యు కుమార్ నేతత్వంలో అవగాహన నిర్వహించారు. శనివారం పులిగడ్డ టోల్గేట్ వద్ద ఎస్సై కే శ్రీనివాస్ వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ఆవశ్యకతను వివరిస్తూ ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి వారిచే తక్షణమే హెల్మెట్ కొనుగోలు చేయించి వారి చేత ధరింపచేసి పంపించారు. ఈ కార్యక్రమంలో సిఐ యువకుమార్తోపాటు, ఎస్సై, ఇబ్బంది పాల్గొన్నారు.



వాహనదారులకు హెల్మెట్లు అందిస్తున్న డిఎస్‌పి విద్యశ్రీ

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి-కంకిపాడు : రాచూరి ఫౌండేషన్, విజయవాడ హెల్ప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరంను ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కంకిపాడు పంచాయతీ కార్యలయంలోఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల ఈ శిబిరం జరుగుతుందని తెలిపారు.

పాస్ పుస్తకాల పంపిణీలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జనవరి 2వ తేదీనుంచి రైతు లకు పాస్ పుస్తకాల పంపిణీ విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని గుడివాడ మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, 11వ అధనపు జిల్లా జడ్జి జి సుబ్రహ్మణ్యం ఆదేశించారు. శనివారం పెదపారుపూడి తహశీల్దార్ కార్యాలయాన్ని న్యాయమూర్తి సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన నూతన పాస్ పుస్తకా లను పరిశీలించి, పాస్ పుస్తకాల పంపిణీ, అలాగే కార్యాల యంలో అందుతున్న సర్వీసుల గురించి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీను నాయక్, రెవిన్యూ ఇనస్పెక్టర్, ఎస్ఐ ప్రవీణ్, వీఆర్‌వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యని ర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు తెలిపారు. ముస్తాబాద్, సావారిగూడెం, పురుషోత్తపట్నం, కొండ పావులూరు, గోపవరపుగూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజ్ పాలెం గ్రామాలలో సరఫరా నిలిపి వేస్తున్నామని, వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

2 నుంచి భూముల రీ సర్వే

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో జనవరి రెండవ తారీకు నుంచి నిర్వహించే భూముల రీ సర్వేకు అధికారులకు రైతులు సహకరించాలని మండల తహసీల్దార్ కే మస్తాన్ సూచించారు. మొవ్వ మండలం కోసూరు, నిడుమోలు గ్రామాల రైతులతో కలసి ర్యాలీ నిర్వహించి గ్రామ సభ జరిపారు. ఈ కార్యక్రమాలలో విఆర్వోలు ఎం నవీన్ రెడ్డి, ఏ రవి, పంచాయతీ కార్యదర్శులు ఎన్ శ్రీలక్ష్మి (డిప్యూటీ ఎంపీడీవో), ఈడే వీర హనుమాన్ గౌడ్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉయ్యూరు :** మండలంలోని కలువపాముల, కాటూరులో శనివారం జరిగిన గ్రామ సభల్లో మండల తాసిల్దార్ ఎం.సురేశ్ కుమార్ పాల్గొని రీసర్వే ఉద్దేశం వివరించి దీనివల్ల భూమి యజమానులకు కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. భూమి యజమాని సర్వే చేయించుకుని అవసరమైన భూహక్కు పత్రాలు అందజేయాలన్నారు. కలవపాముల సర్పంచ్ బాలస్వామి, మండల సర్వేయర్ దగాని సురేశ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** రీ సర్వేను రైతులందరూ సద్విని చేసుకోవాలని మోపిదేవి తాసిల్దార్ హరినాథ్ పేర్కొన్నారు. శనివారం మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో తాసిల్దార్ మాట్లాడుతూ భూ సర్వే రికార్డులు ప్రస్తుత సాంకేతిక, ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా మారుస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని భూ యజమానులకు సర్వే జరిగే తేదీ, సమయం ముందుగానే వ్యక్తిగత నోటీసు ద్వారా తెలియజేస్తారని తెలిపారు. భూ యజమానులు అడిగిన సందేహాలకు తాసిల్దార్ వివరణలు ఇచ్చారు. పెదప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ పొలిమెట్ల ఏసుబాబు, పిఎసిఎస్జ్ చైర్పర్సన్ నాదెండ్ల శరత్చంద్రా పాల్గొన్నారు


ఉయ్యూరులో మాట్లాడుతున్న తహశీల్దారు

దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : జిల్లా కేంద్ర సర్వజన ఆస్పత్రిలో వికలాంగులకు సదరం సర్టిఫికెట్స్ రీ వెరిఫికేషన్ జరుగుతున్న నేపథ్యంలో అధిక పర్సంటేజీల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు జన్ను లక్ష్మణ, కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. సదరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చాలా కచ్చితంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా జరుగు తుందన్నారు. ఒకవేళ ఎవరైనా వికలాంగులకు రి వెరిఫికేషన్ తర్వాత కూడా అన్యాయం జరిగితే న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించ వచ్చున్నారు. దివ్యాంగులు ఎవరికి లంచాలు ఇవ్వక జాగ్రత్తగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు

29న ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 29వ తేదీన చేపట్టిన ఛలో విజయవాడ' కార్యక్రమానికి ఉద్యోగులు తరలిరావాలని ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం సభ్యులు చంద్ర రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించి, అనంతరం ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.



పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం చౌరంపూడి గ్రామంలో 109.54 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయం, రైతుసేవా కేంద్రం, రోడ్లు, వాటర్ పైపులైన్ ను రాష్ట్ర గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలసి పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

ప్రజాశక్తి-చల్లపల్లి : రబీ పంటలకు యూరియా అందు బాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి కుంభా మురళీకృష్ణ తెలిపారు. మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను, పిఏసీఎస్ లను శనివారం పరిశీలించారు. రబీ కాలంలో యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులను హెచ్చరించారు. ప్రతి దుకాణం,పిఎసిఎస్ లవద్ద ఎదుగుల నిల్వలను సూచిస్తూ బోర్డు పెట్టాలని దుకాణా దారులకు సూచించారు. రబి పంట కాలంలో మొక్కజొన్న, ఉద్యానవన పంటల కోసం 236 మెట్రిక్ టన్నుల యూరియా అవసరంనకు తగిన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మొక్కజొన్న ఉద్యానవన పంటలు సాగు చేస్తున్న రైతులు ఈక్రాప్ చేసుకోవాలని తెలిపారు.

కొండలమ్మ దేవస్థాన పరిసరాలు శుభ్రం



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిధిలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మ వారి దేవస్థానాన్ని ప్రతి ఆది, గురువా రాలు 20వేల మంది నుండి 25 వేల మంది భక్తులు దర్శించు కుంటారు. ఈ ప్రాముఖ్యతను దష్టిలో ఉంచుకొని శనివారం అమ్మవారి ఆలయ పరిసరాలను, ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెట్లను శుభ్రం చేసినట్లు కొండలమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు.

ఎలక్ట్రిక్ రంగంలో విస్తృతంగా ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు 'ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఉద్యోగావకాశాలు అనే అంశంపై శనివారం గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పానాసోనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ రమేష్ బాబు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా అయన ఎలక్ట్రిక్ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలు, పరిశ్రమల అవసరాలు, ఆధునిక సాంకేతికత ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగం సాధించాలంటే సాంకేతిక పరిజ్ఞానం, డిజైన్ (ప్యానెల్, జి ఏ డ్రాయింగ్స్), ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, నిర్వహణ, తెలుగు/ఇంగ్లీష్ కమ్యూనికేషన్‌లో మంచి పట్టు ఉండాలని సూచించారు. ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ పి.శోభారాణి మాట్లాడుతూ డా.రమేష్ బాబు వంటి పరిశ్రమల అనుభవం కలిగిన నిపుణులు అందించే మార్గదర్శకత్వం విద్యార్థుల కెరీర్ నిర్మాణానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విభాగపు విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుతో అద్భుతాలు సృష్టించొచ్చు

- డిఆర్‌డిఒ శాస్త్రవేత్త అనిల్ కుమార్



ప్రజాశక్తి-కంచికచర్ల : కృత్రిమ మేధస్సుతో అద్భుతాలు సృష్టించవచ్చని సైంటిస్ట్ డాక్టర్ పి.అనిల్ కుమార్ తెలిపారు. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ ఏఐ అప్లికేషన్స్‌పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హైదరాబాద్ డిఆర్‌డిఒలోని అబ్దుల్ కలాం మిస్సైల్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు పాత్ర, ప్రాధాన్యతను వివరించారు. కృత్రిమ మేధస్సు ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని తెలిపారు. కృత్రిమ మేధ టెక్నాలజీ, పరిశ్రమలో ఒక ముఖ్యమైన భాగంగా మారిందని, కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, కార్యకలాపాల పరిశోధనలలో అనేక సవాళ్ళను, సమస్యలను పరిష్కరించడంలో సహాయ పడుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యం శశిధర్ మాట్లాడుతూ ఇటువంటి గెస్ట్ లెక్చర్స్ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఏఐలో పట్టుసాధిస్తే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామమోహన్ రావు, సిఎస్ సి విభాగాధిపతి డాక్టర్ పి చిరంజీవి పాల్గొన్నారు.

స్త్రీ శక్తికి రూ. 800 కోట్లు కేటాయింపు హర్షణీయం

విజయవాడ : రాష్ట్రంలో మహిళల ఉచిత ప్రయాణ పథకం (స్త్రీ శక్తి)కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి రూ.800 కోట్లు కేటాయించటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ (ఎపిఎస్ఆర్టీసీ) ఎపిపిటిడి జై భీమ్ (జ్ఞానం వర్ధిల్లాలి) అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.కిరణ్‌బుజ్జి, బివిఎస్ఎస్. నారాయణ ఓ సంయుక్త ప్రకటనలో హర్షాన్ని ప్రకటించారు. ఆర్టీసీ ఉద్యోగులకు మేలు చేసేలా పలు నిర్ణయాలు తీసుకోవటం కూడా శుభపరిణామమని పేర్కొన్నారు. వైద్యపరంగా అర్హులైన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేయటం పట్ల వారు హర్షాన్ని వ్యక్తం చేశారు. అన్‌ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే కాక ఇతర ఉద్యోగులకు ఈ ప్రయోజనం వర్తింపచేయటం ద్వారా చాలామందికి మేలు జరుగుతుందని వివరించారు. నిబంధనల ప్రకారం పరిహారం ఇస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల, ఆర్థిక, ఆర్థికేతక సమస్యలను ఒక్కొక్కటి సానుకూలంగా పరిష్కరిస్తూ కార్మికులకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- బోయి సత్యబాబు



ప్రజాశక్తి- విజయవాడ సిటీ: విజయవాడ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్ బి సత్యబాబు, కార్పొరేషన్ డిఈ రాజేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ కొండ ప్రాంతంలో నిధుల కొరతతో 50వ డివిజన్ కొండ ప్రాంతంలో అభివృద్ధి పనులు పెండింగ్లో పడుతున్నాయని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం రూ.640 కోట్లు నిధులు బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సుమారు రూ.200 కోట్ల బిల్లులు చెల్లించకపోవడం వలన ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోతున్నాయన్నారు. మంజూరైన రిటైనింగ్ వాల్ పనులు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో డివిజన్ సిపిఎం నాయకులు జి నాగరాజు, సి. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో హోం మంత్రి అనిత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : బెజవాడ కనకదుర్గమ్మను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. శనివారం ఇంద్రకీలాద్రి కి విచ్చేసిన హెూం మంత్రిఅనిత కు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈఓ శీనా నాయక్, దుర్గగుడి పాలకమండలి సభ్యురాలు సుఖాసి సరిత, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకర్ బాబు, పండితులు సాదర స్వాగతం పలికారు. దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం వంగలపూడి అనితకు ఆశీర్వచన మండపంలో పండితులు వేద స్వస్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనా నాయక్ హెూం మంత్రి అనితకు అమ్మ వారి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదాలను బహుకరించారు.

టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తమీమ్, సుభానీ



ప్రజాశక్తి -విజయవాడ సిటీ : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ కమిటీని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ శనివారం ప్రకటించింది. పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా తమీమ్ అన్సార్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సుభానీలను నియమించారు. వీరిద్దరితో పాటు మరో 16 మందితో టిడిపి పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ కమిటీ ను ప్రకటించటం జరిగింది.

పాడి రైతుల అభివృద్ధికి 'హరిత గోపాలం'

- కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పాడి రైతులకు హరిత గోపాలం పథకం నూతన సంవత్సర కానుక అని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రశంసించారు. శనివారం విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పశువుల మేత కొరతను సమర్థవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎమ్‌జిఎన్‌ఆర్‌ఆర్‌ఈజిఎస్ కింద పశు గ్రాసం సాగును ప్రోత్సహిస్తూ.. పశు గ్రాస క్షేత్రాలు, మేత నర్సరీల ఏర్పాటుకు హరిత గోపాలం పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అనుమతి మంజూరు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వం పాడి రైతులకు అందించిన నూతన సంవత్సరపు కానుకగా అభివర్ణించారు. శనివారం జరిగిన సమితి పాలకవర్గ సమావేశంలో ఈ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాడి రైతులకు మేలైన పశు గ్రాస విత్తనాలు, కనుపులు అందించి యూనియన్ తరుపున తమ వంతు సహకారం అందిస్తామని చలసాని ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు, పాల్గొన్నారు.



పేదలకు వస్త్రదానం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : భవానీపురం శివాలయం సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్వర్గీయ సంధి రెడ్డి మాలకొండ రాయుడు 19వ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర దూదేకుల సహకార కార్పొరేషన్ చైర్మన్ కె నాగూల్ మీరా, మాజీ శాసన మండలి సభ్యులు బుద్దా వెంకన్న హాజరై మాలకొండ రాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్ర దానం, అన్న వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడ్డురి శ్రీ రామ్, మాజీ కార్పొరేటర్లు యేదుపాటిరామయ్య, పత్తి నాగేశ్వరావు, టీడీపీ నేతలు గద్దె క్రాంతి కుమార్, అలగండ్ల సుబ్బారెడ్డి,పీవి చిన్న సుబ్బయ్య, కామ దేవరాజ్, కొనికి కొండయ్య, సురభి బాలు, శివశర్మ, వేమూరి మల్లికార్జున, శివాజీ, పాల్గొన్నారు.



33, 62 డివిజన్లలో పార్కులు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ

నగర పరిధిలో ప్రజల డబ్బుతో ఏర్పాటు చేసుకుంటున్న పార్కుల అభివృద్ధితో పాటు వావాటిని జాగ్రత్తగా, పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజలపై ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 33వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం ముత్యాలంపాడు అల్లూరి సీతారామరాజు పార్కు వద్ద ఏలూరు కాలువ గట్టు మీద అభివృద్ధి చేసిన పార్కును, 62వ డివిజన్ ఎల్‌బిఎస్ నగర్ వికలాంగుల హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన పార్కులను స్థానిక కార్పొరేటర్లు వినెడిఎస్ఎస్ మూర్తి (శర్వాణిమూర్తి), అలంపూరి విజయలక్ష్మీతో కలిసి ఎమ్మెల్యే బొండా ఉమా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా మాట్లాడుతూ... ప్రజలు వారి ఖాళీ సమయాల్లో కొంత సేపు సేదతీర్చుకునేందుకు, చిన్నారులు ఆడుకునేందుకు పార్కులు దోహదపడతాయ న్నారు.

'లిటిల్ బ్రెయిన్స్'లో అమ్మమ్మ, తాతయ్యలకు సత్కారం



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ ఎం. ఫణి ప్రసాద్ , ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ హాజరై వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతమ్మలను ఘనంగా సత్కరించారు, వారితో కలిసి వివిధ సాంస్క తిక కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ అలరించారు. ముఖ్యంగా గ్రేట్ గ్రాండ్ ఫాదర్స్ (ముతాతలు), గ్రేట్ గ్రాండ్ మదర్స్ (తాతమ్మలు) హాజరు ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ, అమ్మమ్మ- తాతయ్యలు, నాన్నమ్మ- తాతయ్యలు పిల్లల జీవితంలో పోషించే పాత్ర ఎంతో విలువైనదని, వారి అనుభవాలు, ఆశీస్సులు పిల్లల భవిష్యత్తుకు దారి చూపుతాయని అన్నారు. తరతరాల మధ్య ఉన్న అనుబంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా పిల్లలకు కథలు, విలువలు భోదిస్తూ మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

'విలువలు ఆధారంగా కెరీర్ నిర్మాణం'పై సదస్సు



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కంప్యూటర్ సైన్స్ విభాగం, పి.బి. సిద్దార్థ కళాశాల ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, కళాశాల ఆధ్వర్యంలో శనివారం డిగ్రీ , పీజీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల కోసం "విలువల ఆధారంగా కెరీర్ నిర్మాణం" అనే అంశంపై ప్రత్యేక పూర్వ విద్యార్థి ప్రసంగాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి, క్విక్ రైడ్ బెంగళూరు సంస్థ స్థాపకులు కె.నాగ మల్లేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరు ట్రాఫిక్ సమస్యకు సాంకేతికతతో ఉన్నత పరిష్కారం ఇవ్వాలనే సంకల్పంమని, దీనికి సరైన, తక్కువ ఖర్చుతో కూడిన స్మార్ట్ కార్‌పూలింగ్ యాప్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు. కేవలం రెండు సంవత్సరాల్లో ట్యాక్సీ సొల్యూషన్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ విజయానికి పట్టుదల, ఆత్మవిశ్వాసం కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మెకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబు రావు, డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి.జంపాల, విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్. రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.


బందరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సిఐటియు మహాసభ జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీలు



ప్రజాశక్తి-కంకిపాడు : విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ పెనమనూరు మండలంలో పోరంకి కార్మిక ఆఫీసు నుండి బైక్ ర్యాలీను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు ప్రారంభించారు. ఈ ర్యాలీలో సిఐటియు పెనమనలూరు మండల నాయకులు ఎస్కే కాసిం, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు రాజు,సిఐటియు మండల నాయకుడు లక్ష్మీనారాయణ, సోమశేఖర్ లక్ష్మణ, పాపారావు, శంకర్రావ పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీ తాడిగడప, కొత్త ఆటోనగర్, 100 అడుగుల రోడ్డు, పెనమనూరు, పోరంకి నిర్వహించారు.

ప్రజాశక్తి-మోపిదేవి : మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం మోపిదేవి లో ఆటో స్టాండ్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్, రిక్షా వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు **ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం గన్నవరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని సిఐటియు కృష్ణా జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెజవాడ తాతాబ్బాయి, మిరప నాగేశ్వరావు, గణేష్, రాంబాబు, సూరగాని సాంబశివరావు, కైలే ఏసుదాస్, పఠాన్ సర్దారు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్** : మచిలీపట్నం సిఐటీయూ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించారు. కోనేరు సెంటర్లో సిఐటియు జిల్లా కోశాధికారి పరుచూరి ధనశ్రీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కోనేరు సెంటర్ నుంచి మచిలీపట్నం రేవతి థియేటర్ సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ కి ర్యాలీ చేరుకుంది. చలో విశాఖ, సిఐటియు మహాసభలు జయప్రదం చేద్దాం తదితర నినాదాలతో ప్రజలను చైతన్య పరిచారు. ఈ ర్యాలీలో సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూర సుబ్రమణ్యం, నగర కన్వీనర్ చిరువోలు జయరావు, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎండి యూనస్, ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగుల సంఘం, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు టి చంద్రపాల్, సీనియర్ నాయకులు డి సత్యనారాయణ, ఎం ఏ బెనర్జీ, కృష్ణాజిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు కంచర్లపల్లి వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ : సిఐటియు అఖిలభారత మహాసభల విజయంతం కోరుతూ విజయవాడలో ప్రచారం విస్తృత రూపం దాల్చింది. కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, ప్లెక్సీలు, హోర్డింగ్‌ల ఏర్పాటుతో పాటు గ్రూపు మీటింగ్‌లు, పని ప్రదేశాలు, నివాస ప్రాంతాలు, కార్మికుల వాడల్లో పలు రూపాల్లో ప్రచారం జరుగుతోంది. సిఐటియు, దాని అనుబంధం సంఘాల నేతలు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం విజయవాడ సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్‌యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ప్రభాస్ కళాశాల ఆటో స్టాండ్ వద్ద కార్మికులు హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆటో కార్మికులను కలుస్తూ... మహాసభల ప్రాధాన్యతను వివరించారు. జనవరి 4న విశాఖలో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి కె.దుర్గారావు కోరారు. ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం హనుమంతరా, బి కుమార్, ఎస్‌కె భాష, పి రామకృష్ణ, మధు, ఎస్‌కె ఫరీద్, ఎ అనిల్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిఐటియు మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ విజయ వాడ సిటీ, మైలవరం, జగ్గయ్యపేట, తిరువూరులో పోస్టర్లను ఆవిష్కరించారు. మైలవరంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.సుధాకర్ మాట్లా డారు. తిరువూరులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.సిహెచ్ సుప్రజ మాట్లాడారు. విజయవాడలో సర్కిల్ వన్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బోయి సత్యబాబు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.


విజయవాడలో...


గన్నవరంలో...


తిరువూరులో...


జగ్గయ్యపేటలో...



దాతల దాతృత్వం అభినందనీయం

ప్రజాశక్తి-ఘంటసాల : పేద ప్రజల కోసం ఆసుపత్రికి బెడ్, ఆక్సిజన్ సిలెండర్లు అందించిన దాతల దాతృత్వం అభినందనీయమని ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని వి.రుద్రవరం గ్రామానికి చెందిన ముద్దినేని రత్నేశ్వరరావు - ముద్దినేని తులశమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ముద్దినేని లక్ష్మణ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం ఒక బెడ్డు, రెండు ఆక్సిజన్ సిలెండర్లు, వీల్ చైర్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా దాత లక్ష్మణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం ఈ వితరణ చేసినట్లు తెలిపారు. ఘంటసాల వైద్యులు ప్రజలకు ఎంతగానో మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పోటీల్లో 'త్రివేణి' విద్యార్థుల విజయం

ప్రజాశక్తి - గుడివాడ : ఏపీ ప్రైవేట్ స్కూల్స్ డెమోక్రటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో త్రివేణి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. శనివారం స్థానిక పాటిమిద త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్.శివశంకర్ మాట్లాడుతూ డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో త్రివేణి విద్యార్థిని, విద్యార్థులు ప్రధమ, ద్వితీయ, తదితర విభాగాలలో 28 బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిత్రయూనిట్

బందరులో 'త్రిముఖ' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : 'త్రీముఖ' చిత్ర యూనిట్ మచిలీపట్నంలో వరం సెంట్రల్ మాల్‌లో శనివారం సందడి చేసింది. జనవరి 2 న చిత్రం రిలీజ్ సందర్భంగా రాష్ట్రమంతా చిత్రం ప్రమోషన్ చేస్తున్నామని చిత్ర యూనిట్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్రం యూనిట్ సభ్యులు మాట్లాడారు. హీరో యోగేష్ మాట్లాడుతూ తన స్వగ్రామం బందరేనన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంగా కొనసాగుతున్న చిత్రం అన్ని అంశాలు తో ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. సన్నీ లియోన్, షకలక శంకర్, జెమిని సురేష్ తదితర సినీ ప్రముఖులు ఈ చిత్రంలో నటించారన్నారు. ఐదు భాషలలో ఈ సినిమా రిలీజ్ కు సిద్ధంగా ఉందన్నారు. ప్రేక్షకులు త్రిముఖ సినిమాను ఆదరించాలని కోరారు.

జాతీయ యోగా పోటీలకు 'శ్రీవిశ్వశాంతి' విద్యార్థులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : జాతీయ యోగాసన సబ్ జూనియర్స్ పోటీల్లో శ్రీవిశ్వశాంతి స్కూల్ విద్యార్థులు పాల్గొంటున్నట్లు విద్యాసంస్థల డైరెక్టర్ మాదల సూర్యశేఖర్ తెలిపారు. ఈనెల 30 నుంచి జనవరి 2వరకు మహారాష్ట్ర లోని సంగమ్నర్లో జరిగే 6వ జాతీయ యోగాసన పోటీ లకు సబ్ జూనియర్స్ విభాగంలో పాల్గొనేందుకు 9మంది బాలురు, 9 మంది బాలికలు ఆదివారం తరలివెళుతున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు స్కూల్లో ని ర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు గొట్టిపాటి రామక ష?ప్రసాద్, అధ్యక్షులుఏ.రాధిక, సెక్రటరీ పి.ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షుడు డి.దుర్గారావు, బెనర్జీ, ముదిగొండ శాస్త్రి హాజరై విద్యార్థులను అభినందించారు.



పదోతరగతి విద్యార్థుల అభ్యాసన తీరు పరిశీలన

ప్రజాశక్తి-మొవ్వ : వచ్చే సంవత్సరం మార్చి 16వ తారీకు నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా నిర్వహిస్తున్న వంద రోజులు యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రత్యేక అధికారులుగా నియమితులైన మండల స్థాయి అధికారులు పిల్లల అభ్యాసన తీరుతెన్నులపై పరిశీలన చేపట్టారు. దీనిలో భాగంగా కోసూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌కి కేటాయించిన అధికారి మండల తహసిల్దార్ కే మస్తాన్ విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరై సాయంత్రం పూట పెట్టే పరీక్షల్లో అధిక మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే విద్యలో వెనుకబడిన వారి పట్ల ప్రత్యేకత తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు వి సమాధానరావు, ఆర్ ఐ ఏ విజయదుర్గ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పేద విద్యార్థినులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : పేద విద్యార్థినుల ఫీజు కోసం హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వెంకట్ యాభై వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. విజయవాడ కు చెందిన తండ్రి లేని ఇద్దరు ఆడ పిల్లలు దమ్ము అశ్విని, సూర్య దుర్గ లక్ష్మీలు ఇంటర్ రెండ వ ఏడాది చదువుతున్నారు. వారికి ఒక్కొక్కరికి 25,000 చొప్పున ఇద్దరికి ట్రస్ట్ కార్యాల యంలో శనివారం అందించారు. ట్రస్ట్ ఫౌండర్ చందన వెంకట్ వారు కష్టపడి చదివి మంచి స్థాయికి రావాలని అభిలషించారు.



సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ : సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ 16వ వార్డు దుర్గా నగర్‌లో శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజా దర్బార్ నిర్వహించారు. 16వ వార్డులో డ్రెయినేజీలు, సిసి రోడ్లు, మట్టి రోడ్లు, వీధి లైట్లు వెలిగించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని పలువురు ఎమ్మెల్యేకు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి వినతిని ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని, తద్వారా ప్రతి సమస్యపై పారదర్శకంగా పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. నందిగామ మున్సిపల్ పరిధిలో కూటమి ప్రభుత్వ హయాంలో ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం నిత్యాన్నదానం పథకానికి బాపట్ల జిల్లా గురువుపాలెంకు చెందిన బండారు విజయ్ కృష్ణ కుమారుడు ఆశిష్ రామ్ రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



భూ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి మైలవరం : వ్యవసాయ భూములకు సంబంధించి రీసర్వే జరుగుతుందని భూ హక్కుదారులు, రైతులు అందుబాటులో ఉండి అవసరమైన పత్రాలు సమర్పించి సర్వేకు సహకరించాలని తహశీల్దార్ అబ్దుల్ దరియా అన్నారు. మండలంలోని పొందుగల, చంద్రగూడెం గ్రామాలలో శనివారం గ్రామ సభలు నిర్వహించి రీసర్వే గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టులో భూ హక్కుదారులు, రైతులు భాగస్వాములై తమ వ్యవసాయ భూములకు సంబంధించి పత్రాలతో అందుబాటులో ఉండాలన్నారు. పొందుగల, చంద్రగూడెం, వెల్వడం గ్రామాలు నాలుగో విడత రీ సర్వే ప్రాజెక్టు కింద ఎంపికయ్యాయన్నారు. వెలవడంలో ఈ నెల 29న గ్రామసభ జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



పల్లె పండుగ 2.0తో గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వత్సవాయి : రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సిఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని శాసన సభ్యులు రాజగోపాల్ తాతయ్య అన్నారు. మండలంలోని మంగొల్లు గ్రామంలో పల్లె పండుగకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శ్రీకారం చుట్టారు. వత్సవాయి మండలం మంగొల్లు గ్రామంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. గ్రామంలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, గ్రామ పశుపోషణ కోసం ఏర్పాటు చేసిన గోకులం షెడ్డును ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, పశుసంపద అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ 2.0 కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపి కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, సొసైటీ చైర్మన్ బొల్లం పురుషోత్తం, సర్పంచ్ అన్నెపాక ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిరుమల గిరి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ ఈజీఎస్) నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా పెరుగుతాయని అన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన గోకులం షెడ్డును ప్రారంభించారు. రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నితిన్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, దర్శి విజయ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. శనివారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిర్మించబోతున్న ఇఎల్ఎస్ఆర్ ట్యాంకుల స్థలాలను పరిశీలించారు. ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా, ప్రతి ఇంటికీ సమృద్ధిగా నీరు అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో రూ.76 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలోని 10 మందికి సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పంపిణీ చశారు. శనివారం పట్టణంలోని తన నివాసంలో పది మంది లబ్ధిదారులకు రూ. 6,50,000 విలువైన సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆర్థిక సహాయం అందుకున్న బాధితులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే రాజగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దం హుస్సేన్ (ఏసుబాబు), ఇంజం రామారావు, మల్లెల కొండయ్య, గుండ్ల కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.





పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు చదువుకుని, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునందిస్తాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ తెలిపారు. మండలంలోని చిల్లకల్లు మండలప్రజా పరిషత్ కార్యాలయంలో కొల్లా జగపతి అధ్యక్షతన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మండల పరిషత్ అభివృద్ధి అధికారి నితిన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే యువ పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం జెడ్ (జీరో ఎఫెక్ట్, జీరో డిఫెక్ట్) సర్టిఫికెట్ ఉచితంగా జారీ చేసుందని చెప్పారు. అలాగే పారిశ్రామికవేత్తలుగా ముందుకు వచ్చే యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3 లక్షల వరకూ రుణ సదుపాయంతో పాటు రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.సాగర్, ఎంఎస్ ఐఈ సిబ్బంది, డి లింగాచారి, సిద్ధి విశ్వరూపచారి కామేశ్వరావు, బి శ్రీనివాస చారి, పుల్లచారి, వెంకటాచారి చిన్నతరహా పరిశ్రమం ప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు 2026 సంవత్సరానికి జీవన ధ్రువ పత్రాలు సమర్పించాలని స్థానిక ఉపఖజానాధికారి ఎస్ ప్రవుల కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగ్గయ్యపేట ఉప ఖజానా కార్యాలయంలో ధ్రువ పత్రాలు స్వీకరణకు జనవరి నుంచి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పింఛన్ పుస్తకం, చరవాణి తమ వెంట తీసుకోని రావాలని కోరారు. మీసేవ కేంద్రాలు, పోస్టాఫీసుల్లో, ఆన్లైన్లో కూడా సమర్పించవచ్చన్నారు. ఫిబ్రవరి 28లోగా జీవన ధ్రువ పత్రాలు ఇవ్వాలని, లేకపోతే మార్చి నుంచి పెన్షన్ నిలిపివేయబడుతుందని తెలిపారు.



ఉపాధి హామీ పేరు మార్చొద్దు : ఎంపిపి

ప్రజాశక్తి-ఎ.కొండూరు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడమంటే మహాత్మా గాంధీని అవమానించడమేనని ఎ.కొండూరు ఎంపీపీ కలసాని నాగలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు భూక్యా గన్య ఆరోపించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తూ ఆ పథకాల పేర్లను మారుస్తున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సర్పంచుల పరిస్థితి దయనీయంగా మారిందని, 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీలకు విడుదల చేసి ఆ నిధులను ఖర్చు చేయకూడదని షరతులు విధించడం పట్ల సర్పంచులు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, ఏపీవో అనురాధ, ఏపీఎం యెహోషువ, ఆర్డబ్ల్యుఎస్ ఎఈ సిహెచ్ లక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి నరేంద్ర, విద్యుత్ శాఖ ఏఈ పి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తిరువూరు : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన తిరువూరు బైపాస్ రోడ్డులో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోకిలంపాడులో విఆంఎగా పని చేస్తున్న కోటమర్తి కృష్ణ ద్విచక్రవాహనంపై తహశీల్దార్ కార్యాలయానికి వెళుతుండగా తిరువూరు బైపాస్ రోడ్డులోని రిలయన్స్ బంక్ వద్ద ఎదురెదురుగా వస్తున్న బైక్ ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ఇరువురికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తిరువూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



యూరియా సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : యూరియా కొరత సృష్టించకుండా రైతులకు సక్రమంగా ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి (ఆర్డీఓ) కె.మాధురి ఎరువుల దుకాణ డీలర్లను ఆదేశించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆమె శనివారం వ్యవసాయ శాఖ అధికారులు సొసైటీల కార్యదర్శులు, ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో యూరియా కొరత సృష్టించొద్దని, రైతులకు యూరియా, ఇతర ఎరువులను సజావుగా పంపిణీ చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు ఎరువుల షాపులను తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించాలని తెలిపారు.



ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమోక్రటిక్ మెగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఆధ్వర్యంలో ఇటీవల గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ఆటల పోటీల్లో స్థానిక ఏఏఎన్ఎం అండ్ వి.వి.ఆర్ ఎస్ ఆర్ హైస్కూల్ విద్యార్థిని , విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎక్కువ స్థానాల్లో ప్రధమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి పాఠశాలకు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారని డైరెక్టర్ శ్రీనివాస మూర్తి శనివారం తెలిపారు. ఈ ఆటల పోటీల్లో శిక్షణ ఇచ్చిన పిఈటిలు పి భూపాల్ రెడ్డి , ఎస్ రాధాలను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఎ. కుంజుమన్,స్పోర్ట్స్ ఇంచార్జ్ నాగార్జున, జి జ్యోతి, రామారావు సువర్ణాని, వజ్రధరరావులు. ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం అయ్యంకి అడ్డరోడ్డు సమీపంలోని యద్దనపూడి పొలాలలో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో గొట్టిపాటి సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తారీకు నుంచి జనవరి 10 వ తారీకు వరకు నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్స్ కు క్రీడా ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు. కృష్ణా- గుంటూరు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో క్రీడా బృందాలు పాల్గొనే ఈ క్రికెట్ పోటీలను పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, గుడివాడ డి.ఎస్.పి వి.ధీరజ్ వినీల్ తదితరులు ప్రారంభిస్తారని గొట్టిపాటిసాయి శనివారం తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కమిటీ సభ్యులు శ్రీకాంత్, పెదపూడి రాధాకష్ణ పాల్గొన్నారు.



డస్టుబిన్లు అందిస్తున్న దృశ్యం

డస్టు బిన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో ఇమ్రాన్ కోరారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి గుడ్లవల్లేరు మండల పరిషత్ కి వచ్చిన పుష్ కార్ట్లను ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ శనివారం పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఒక్కో పంచాయతీకి ఒక పుష్ కార్ట్, నాలుగు డస్ట్ బిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీటీసీ వి ఎలీషారావు, కార్యదర్శులు కందుల వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాదర్బార్లో వినతుల వెల్లువ

ప్రజాశక్తి-పామర్రు : నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. స్థానిక పామర్రులో శనివారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా దర్బార్లో మొత్తం 39 సమస్యలు నమోదు కాగా, వాటిలో 8 సమస్యలకు అక్కడికక్కడే తక్షణ పరిష్కారాలు అందించారు.. పామర్రు మండల తాసిల్దార్ రవికాంత్, జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు,పామర్రు టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం పేరు మార్పుతో నష్టం

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి పేరు మార్చి ఆ స్థానంలో వికసితభారత్ జిరాంజి అనే పేరును పెట్టి పేద కూలీలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలపై సిఐటియు,ఎపి వ్యవసాయ కార్మిక సంఘం,ఎపి కౌలు రైతు సంఘం,ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వర్లకు వినతిపత్రం అందించారు. ఈ నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని లక్షలాది ఎకరాల పేదల భూమీ అభివృద్ధి కోల్పోతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు.7 ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఓడుగు గంగాధర్ ప్రసాద్ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** సమస్యలు సత్వరం పరిష్కారం అయ్యేలా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు.



పామర్రులో...




గుడివాడలో...

శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. న్యూ ఇందిరా నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య, పిన్నమనేనినగర్లో వాటర్ పైప్ లైన్ సమస్యపై స్థానికులు ఇచ్చిన అర్జీలను తీసుకుని వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ ప్రసాద్, తహశీల్దార్ కిరణ్కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్వామిత్వ సర్వే

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తుల సర్వే, డిజిటల్ మ్యాపింగ్ చేయడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాభివృద్ధి ప్రణాళిక (స్వామిత్వ) కార్యక్రమం దశలువారిగా అమలు చే స్తున్నట్టు ఎంపీడీఓ జీఎస్వి శేషగిరిరావు అన్నారు. కడవకొల్లులో శనివారం నిర్వహించిన స్వామిత్వ సర్వే ప్రత్యేక గ్రామసభలో ఎంపీడీఓ పర్యవేక్షణాధికారిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వామిత్వ సర్వే వివరాలు గ్రామస్తులకు వివరించి సర్వేకు అందరూ సహకరించాలన్నారు. సర్పంచ్ మంగినేని సుదారాణి, టీడీపీ నాయకుడు కుప్పాల అం జిబాబు, గ్రామసచివాల య ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సర్వే వివరాల పత్రం అందజేస్తున్న ఎంపీడీఓ శేషగిరిరావు

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆర్తజన బాంధవుడు మండలి వెంకటకృష్ణారావు అని ఇండియా విలేజి మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ కొనియాడారు. ఎంవి కష్ణారావు శతజయంతి వేడుకలలో భాగంగా శనివారం అవనిగడ్డలోని వంతెన సెంటర్లో గల వెంకటకృష్ణారావు విగ్రహానికి డాక్టర్ సురేష్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూ 20 వేల వ్యయంతో 45 మంది నిరుపేద ఎస్టీలకు నూతన వస్త్రాలను నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ను వెంకటరామ్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఐవిఎం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి. వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి : బండి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : వివిధ రకాల సంక్షేమ పథకాలతో మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 47 డివిజన్ సచివాలయం ప్రాంగణంలో శివగోపాల్ శ్రీ శక్తి మహిళ పరస్పర సహకార పరపతి సంఘం డ్వాక్రా గ్రూపు మహిళలతో సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. డ్వాక్రా గ్రూపుల ద్వారా వచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి డివిజన్ ఇన్చార్జిలు ఆళ్ళ మాధవ, మహమ్మద్ షాహీనా, వడ్డి చిరంజీవి కుమార్, విన్నకోట దుర్గా ప్రసాద్, విన్నకోట శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బండి రామకృష్ణ

అన్నసమారాధన

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం అధికసంఖ్యలో యాత్రికులు దర్శించుకొని మొక్కుబడులను తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు.

బాల్యవివాహాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : లీగల్ సర్వీసెస్ అథారిటి సూచనల ప్రకారం రాష్ట్రాన్ని బాల్య వివాహ రహితంగా నిలబెడదామని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. సుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాయ్య సేవాధికార కమిటి, లీగల్ సర్వీసెస్ అథారిటి మండల చైర్మన్ న్యాయమూర్తి బాలసుబ్రహ్మణం మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ సుచనల ప్రకారం బాల్య వివాహ రహిత రాష్ట్రంగా నిలుపుదామన్నారు. జువైనల్ జస్టిస్ యాక్ట్, గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీను నాయక్, డిప్యూటి ఎండివో పూర్ణచంద్రరావు, ఎస్ఐ ప్రవీణ్, అంగనవాడి టీచర్లు సూపర్వైజర్లు, వెలుగు కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

31న పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని 21 గ్రామాలలో జరిగే ఎన్టీఆర్ భరోసా డిసెంబర్ నెల పెన్షన్లు జనవరి 1న కాకుండా ఈనెల 31వ తారీకునే పంపిణీ చేస్తారని ఎంపీడీవో డి సుహాసిని పేర్కొన్నారు. జనవరి ఒకటిన పంపిణీ చేయాల్సిన ఈ పెన్షన్లు నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. అలాగే మిగిలిపోయిన పింఛన్లను జనవరి రెండవ తారీఖున పంపిణీ చేస్తారని వివరించారు.



అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశకి-చల్లపల్లి : మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరంలో అగ్నిప్రమాద బాధితులను అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్, జనసేన, టీడీపీ నేతలు పరామర్శించి సహాయం అందించారు. వెలగం అనూరాధకు చెందిన పూరిల్లు దగ్ధం కావడంతో కట్టుబట్టలతో మిగిలిన తల్లి కుమార్తెలకు మండలి వెంకట్రామ్ దుప్పట్లు, దుస్తులను అందజేశారు. జనసేన నేతలు సమీకరించిన పది వేల రూపాయల ఆర్థిక సాయా న్ని బాధితులకు అందించారు. న్యాయవాది తుటారం ప్రసాద్ మరో వెయ్యి రూపాయలు సహాయం చేశారు.

4న పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని కేసరపల్లి వీకేఆర్ కళాశాలలో జనవరి 4వ తేదీ ఉదయం 10 గంటలకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఎంవీఎల్. ప్రసాద్, కార్యదర్శి ఎన్ బి ఎం. మురళీకృష్ణ వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ కళాశాలలో చదివిన వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. వీరందరూ ఒకే వేదికపై కలుసుకునేందుకు వీలుగా ప్రతియేటా పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామ ఉప సర్పంచ్ శీలం శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శ్రీకాకుళంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఇతర కూటమి నేతల సమక్షంలో శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షులు దాసం రామకృష్ణతో పాటు జనసేన నాయకులు కొండవీటి నాని, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వేతన వెతలు

గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే ఇళ్ల పన్నులు, కుళాయి పన్నులను ఆన్‌లైన్ చేసిన ప్రభుత్వం కార్మికుల వేతనాల విడుదలను విస్మరించింది. దీంతో గ్రామ పంచాయతీల్లో అరకొర వేతనాలతో పనిచేస్తున్న టెండర్ కార్మికులు, క్లాప్ మిత్రాలు మూడు నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. ఆయా పంచాయతీల్లో రోజువారీ పనులు చేస్తున్నా వేతనాలు అందక పస్తులు ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు.

మేజర్ పంచాయతీ అవనిగడ్డ గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల మరమ్మత్తులు 40 మంది టెండర్ కార్మికులు పని చేస్తున్నారు. ఒక్కొక్కరికి నెలకు రూ.14 వేలు వేతనం ఇవ్వాలి. మరో 30 మంది నెలకు రూ.6 వేల వేతనానికి సంపద సృష్టి కేంద్రాల్లో పని చేస్తున్నారు. నెలకు రూ.6 వేలు, రూ.7 వేలకు మాత్రమే కార్మికులకు చెల్లించే మైనర్ పంచాయతీలు ఉన్నాయి.

జిల్లాలోని 497 గ్రామ పంచాయతీల్లో 4,600 మంది కార్మికులు వివిధ పనులు చేస్తున్నారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల వేతనాలు కార్మికులకు అందలేదు. వసూలైన ఇంటి, కుళాయి పన్ను నిధులను గతంలో గ్రామ పంచాయతీల్లో కార్మికులకు వేతనాలను చెల్లించారు. కొన్ని నెలల క్రితం ఇంటి పన్ను, కుళాయి పన్నుల చెల్లింపులన్నిటిని ప్రభుత్వం ఆన్‌లైన్ చేసింది. దీంతో కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ సిస్టం

7 వీక్షణం

(సిఎఫ్ఎంఎస్) ద్వారా పంచాయతీలకు నిధులు విడుదలయితేనగానీ కార్మికుల వేతనాలు చెల్లించలేమని పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు చెబుతున్నారు.

మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు మండిపోతున్నాయి. ఇతర ఉపాధి మార్గాలు లేక గత్యంతరంలేని పరిస్థితుల్లో అనేక మంది గ్రామ పంచాయతీ కార్మికులు అరకొర వేతనాలకే పని చేస్తున్నారు. ఇచ్చే వేతనాలు చాలక నెలాఖరకు చాలా మంది అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఇచ్చే అరకొరత వేతనాలు నెలల తరబడి అందకపోవడం కార్మికులను ఆందోళనకు గురిచేస్తోంది.

గ్రామ పంచాయతీల్లో తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పరిశుభ్రత, సంపద కేంద్రాల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వం మాటల్లో గొప్పలు చెబుతోంది. ఆచరణలో మాత్రం ఆయా పనులు చేసే కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా పస్తులు పెట్టడం విమర్శలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో పంచాయతీల ద్వారా తమ వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు కోరుతున్నారు.

డిఎస్ఆర్‌వి ప్రసాద్

మహిళా బాస్కెట్ బాల్ పోటీల్లో కెబిఎన్ ప్రతిభ

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : బెంగళూరులో త్వరలో జరుగబోయే దక్షిణ భారత విశ్వవిద్యాలయాల స్త్రీల బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొనే కృష్ణా విశ్వవిద్యాలయ జట్టుకు తమ కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. శనివారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 19న స్థానిక ఆంధ్ర లయోలా కళాశాలలో డాక్టర్ ఎమ్మార్ఏఆర్ పీజీ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల స్త్రీల బాస్కెట్బాల్ పోటీలో తమ కళాశాల తృతీయ స్థానం పొందినట్లు చెప్పారు. ఈ విజయం ద్వారా తమ విద్యార్థినులు బి.సత్య, స్వాతి దక్షిణ భారత స్థాయి జట్టుకు ఎంపికయ్యారన్నారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ తమ విద్యార్థినులను ఉత్తమ క్రీడాకారిణులుగా తీర్చిదిద్దుతున్న కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావుని అభినందించారు. రతన్ టాటా ఇంక్యుబేషన్ హబ్ సీఈఓ జి.కృష్ణన్, ఎస్ఆర్ఎస్‌వి బీఈడీ కళాశాల సెక్రటరీ మాజేటి సతీష్, ఎస్‌కెపివివి హిందూ హై స్కూల్స్ విద్యా సంస్థల పరిపాలనాధికారి డాక్టర్ వి నారాయణరావు, తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

నాణ్యమైన సేవలతోనే ప్రజల మన్ననలు : బోండా ఉమా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగరం విస్తృత స్థాయిలో విస్తరిస్తున్న నేపథ్యంలో నగరానికి వస్తున్న అతిథుల సౌలభ్యం కోసం సామాజిక సేవా దృక్పథంతో దారా కరుణశ్రీ "దారాస్" విడిదిల్లు ఏర్పాటు చేయడం అభినందనీయని సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు అన్నారు. అయోధ్య నగర్, లోటస్ ల్యాండ్ మార్క్ ప్రాగణంలో శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ వేడుకల నిర్వహణ కోసం ప్రారంభమైన ఈ విడిదిల్లు జనాదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు. దారాస్ లా సెంటర్‌ను కుటుంబ న్యాయ స్థానం జడ్జి మాధవరావు, చార్టర్డ్ అకౌంటెంట్ సుబ్బారాయుడుతో కలిసి ప్రారంభించారు. కరుణశ్రీ అందిస్తున్న సామాజిక సేవలను ఎమ్మెల్యే బోండా ప్రశంసించారు. లయన్స్, వాసవి క్లబ్బుల ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతూనే అమృత హస్తం ద్వారా లక్షలాది మంది నిరుపేదల కడుపు నింపుతున్నారన్నారు. నేత్రదానం చేయించడంలో ఆమె చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ గుడివాడ కృష్ణ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



29న ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అకాడమీ నూతన చైర్మన్ ముహమ్మద్ ఫారూక్ షుబ్లీ అధ్యక్షతన 'సురూర్-ఎ-ఉర్దూ మహోత్సవ్' కార్యక్రమాన్ని ఈ నెల 29న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఫారూక్ షుబ్లీ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సాంస్కృతిక వేడుకలకు ముఖ్య అతిథులుగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి జనాబ్ ఎన్.ఎండి.ఫరూక్, ప్రభుత్వ సలహాదారులు జనాబ్ ముహమ్మద్ అహ్మద్ షరీఫ్, విశిష్ట అతిథిగా మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి సీహెచ్ శ్రీధర్, గౌరవ అతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వర రావు, సుజనా చౌదరి, గద్దె రామ్మోహన్ రావు, బోడే ప్రసాద్ హాజరవుతున్నట్లు తెలిపారు.



ఉద్యమాలను అణచేందుకే పీడీ యాక్ట్

- సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

విస్సన్నపేట : రాష్ట్రంలో ఉద్యమాలను ఆపేందుకే పీడీ యాక్ట్ కేసులు పెడుతున్నారనిసిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ అన్నారు. విస్సన్నపేటలోని సుందరయ్య భవనంలో మండల కమిటీ సమావేశం గద్దల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లా రైతు సంఘం కార్యదర్శి అప్పలరాజుపై పిడి యాక్ట్ కేసు పెట్టి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అక్కడ కార్పొరేట్లకు భూములను కట్టబెడుతుంటే ప్రజల తరపున పోరాడుతున్న అప్పలరాజుపై పిడి యాక్ట్ కేసులు పెట్టి ఉద్యమాల్ని ఆపాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న కమ్యూనిస్టు నాయకులపై పెడుతున్న కేసులకు భయపడేది లేదని, ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తామని, రాష్ట్రంలో సూపర్ సిక్స్ అమలు చేయటం లేదుగానీ ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులపై మాత్రం కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. విస్సన్నపేట మండలంలో ప్రజలు స్థానికంగా అనేక సమస్యలపై ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రజలకు మంచి పరిపాలన అందిస్తామని చెబుతున్న కూటమి ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి ప్రజల సమస్యల పరిష్కరించాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ప్రజల తరపున అనేక పోరాటాలు నిర్వహిస్తామని, అరెస్టులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, కమిటీ సభ్యులు మేకల జ్ఞాన రత్నం, ఆడిమిల్లి కిషోర్, పులిబల్ల ఏడుకొండలు, వినుకొండ రంగారాణి, కరెంట్ల ధనలక్ష్మి, కోలేటి రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డివి కృష్ణ

నేడూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు : ఎస్ఇ

ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 28న (ఆదివారం) సెలవు అయినప్పటికీ... జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు వసూలు కేంద్రాలు యథావిధిగా పని చేస్తాయని జిల్లా విద్యుత్‌శాఖ ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ యు హనుమయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... విద్యుత్ వినియోగదారులు నేరుగా ఇంటి వద్ద నుంచే విద్యుత్ బిల్లులను చెల్లించే సదుపాయం సంస్థ కల్పించిందన్నారు. ఎపిసిపిడిసిఎల్ కస్టమర్ యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే విద్యుత్ సర్వీసు నెంబర్‌ను యాప్‌లో రిజిస్టర్ చేసుకొని తద్వారా తమ విద్యుత్ బిల్లులను చెల్లించుకోవచ్చునని అన్నారు. గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, బిల్ డెస్క్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చునని అన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్.ఇ హనుమయ్య కోరారు.

దుర్గమ్మ ఆలయానికి విద్యుత్ కట్

చర్యల అనంతరం పునరుద్ధరణ

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై పవర్ వివాదం చోటుచేసుకుంది. దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో గంట సేపు కరెంటు కట్ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో.. ఆ సమయంలో ఆలయ అధికారులు జనరేటర్ల ద్వారా దర్శనాలు కొనసాగించారు. ఈ ఘటనపై ఆలయ ఈవో శీనా నాయక్ విద్యుత్ అధికారులతో చర్చలు జరిపారు. చర్చల అనంతరం అమ్మవారి ఆలయానికి మళ్లీ కరెంటు సరఫరా ప్రారంభమైంది. అయితే, గత రెండేళ్లుగా అప్పారావుపేట పాముల కాలువ వద్ద ఉన్న సోలార్ ప్లాంట్ ద్వారా ఇంద్రకీలాద్రి దేవస్థానం రోజుకు 24 మెగావాట్ల విద్యుత్‌ను ఏపీ విద్యుత్ మండలికి ఉచితంగా అందిస్తోంది. దానికి ప్రతిగా దేవస్థానానికి చెందిన 10 విద్యుత్ సర్వీసులకు ఉచిత కరెంటు సరఫరా చేయాలనే ఒప్పందం ఉంది. ఇప్పుడు అదే 10 సర్వీసులకు బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ కోరడం వివాదానికి కారణమైంది. ఒప్పందం ప్రకారమే రూ.2 కోట్ల వ్యయంతో సోలార్ ప్లాంట్ నిర్మించామని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఒప్పందం రద్దు చేస్తే రూ.2 కోట్ల ప్రజాధనం వృథా అవుతుందని ఈవో శీనా నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఒకసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఈవో కోరారు. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు యథావిధిగా దుర్గమ్మ దేవాలయానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

సిపిఎం నాయకులు దుర్గారావుకు మాతృవియోగం



ప్రజాశక్తి-విజయవాడ : సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు మాతృమూర్తి కరోతి పాపాయమ్మ (80) వయోభారంతో శనివారం రాత్రి తన స్వగృహంలో మృతి చెందారు. సింగ్‌నగర్ 59వ డివిజన్‌లో నివాసముంటున్న దుర్గారావు వద్దనే తల్లి పాపాయమ్మ ఉంటున్నారు. శనివారం సాయంత్రం ఆమె అస్వస్థతకు గురవ్వడంతో కుటుంబ సభ్యులు పాపాయమ్మను ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నంలోనే ఆమె మృతి చెందారు. వయో భారంతో ఉన్న పాపాయమ్మ 40 రోజుల క్రితం పక్షవాతానికి గురయ్యారు. దుర్గారావు తండ్రి అప్పన్న కూడా ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందాడు. ఆయన మృతి చెందేంత వరకు పార్టీ సీనియర్ సభ్యులుగా ఉన్నారు. పాపాయమ్మ- అప్పన్నలకు ఐదుగురు సంతానం. పెద్ద కుమారుడు దుర్గారావు పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా పని చేస్తూ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్నారు. సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శిగా కూడా పని చేస్తున్నారు. పాపాయమ్మ మృతి వార్త తెలిసిన వెంటనే సింగ్‌నగర్ ఏరియాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాపాయమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. దుర్గారావుతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు దుర్గారావు తెలిపారు.

బస్సులో చెలరేగిన మంటలు

- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ బస్టాండ్ అరైవల్ బ్లాక్ వద్ద గుంటూరు- విజయవాడ మెట్రో లగ్జరీ ఎసి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. అరైవల్ బ్లాక్ వద్ద బస్సు ఆగి ఉన్న సమయంలో ఒక్కసారిగా శబ్దం వచ్చిందని, ఆ తరువాత మంటలు వచ్చాయని స్థానికులు తెలిపారు. వెంటనే ఫైర్ సిబ్బంది రంగంలోకి దిగి మంటలను ఆర్పివేశారు. బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయవాడ ఆటోనగర్‌కు చెందిన ఎపి 16 జెడ్ 247 నెంబర్ గల మెట్రో లగ్జరీ ఎసి బస్సు డ్రైవర్ డి.ఎన్.రావు ఉదయం ఒక ట్రిప్ విజయవాడ- గుంటూరు వెళ్లి వచ్చాడు. సాయంత్రం 3.30 గంటల సమయంలో రెండవ ట్రిప్ గుంటూరు వెళ్లడానికి పిఎన్ బస్‌స్టేషన్ ప్లాట్‌ఫామ్ వద్ద ఆగి ఉంది. ఒక్క సారిగా ఇంజన్ భాగం నుంచి మంటలు చెలరేగాయి. ఈ బస్సు పక్కనే పలు రూట్లకు వెళ్లాల్సిన బస్సులున్నాయి. బస్‌స్టేషన్‌లో ప్రయాణికులు కూడా అధిక సంఖ్యలోనే ఉన్నారు. ఒక్కసారిగా మెట్రో లగ్జరీ ఎ.సి బస్సులో నుంచి మంటలు రావడంతో ప్రయాణికులు, ఆర్టీసి సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.